క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల కరపత్రాల విడుదల



పెన్నహోబిలంలో కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ అధికారులు

ఉరవకొండ రూరల్: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను శనివారం ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె. విజయ్‌కుమార్, అర్చకులు, సిబ్బంది విడుదల చేశారు. మే 2 తేదీ ఉత్సవ మూర్తులు ఆమిద్యాల నుంచి రావడం. 3న ప్రాకారోత్సవం, 4న చంద్రప్రభ వాహనోత్సవం, 5న గోవాహనోత్సవం, శేషవాహనోత్సవం, 6న హంసవాహనోత్సవం, 7న హనుమంతోత్సవం, 8న గరుడవాహనోత్సవం, 9న ఐరావత వాహనోత్సవం ఉంటుందని ఈఓ తెలిపారు. అలాగే 10న మడుగు తేరు, సాయంత్రం దూళోత్సవం. 11న అశ్వవాహనం, 12న ధ్వజ అవరోహణం, శయనోత్సవం 13న ఉత్సవ మూర్తులు పెన్నహోబిలం నుంచి ఆమిద్యాలకు తీసుకువెళ్తారన్నారు. అనంతరం స్వామి పల్లకీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనన్నారు. ఈ మేరకు శనివారం మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గం మున్సిపాలిటీతో పాటు రూరల్ మండల వలంటీర్లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలకు కంబదూరు, బ్రహ్మసముద్రం మండలాల వలంటీర్లతో మంత్రి సమీక్ష ఉంటుందన్నారు. ఆయా మండలాల వలంటీర్లు తప్పక హాజరు కావాలని మంత్రి కార్యాలయం పేర్కొంది.

కామధేను వాహనంపై శ్రీవారు



శ్రీనివాసుడి ఊరేగింపు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. అశ్వవాహనం పూజకు సహకరించిన భక్తుల ఆధ్వర్యంలో శ్రీనివాసుడికి వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు మహామంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, దాతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. కాగా ఆదివారం శ్రీవారి రథోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు 'అక్షయ తృతీయ'



అలంకరణలో పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి

కళ్యాణదుర్గం: వైశాఖ శుక్ల పక్ష అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు జయం పురుషోత్తం తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటలకు దేవాలయ పోషకులచే పౌరోహిత్యం నిర్వహించే బ్రాహ్మణ వేదమూర్తులకు స్వయంపాకం, గొడుగు, పాదరక్షణలు దానం చేస్తామన్నారు. కార్యక్రమం నిర్వహణకు విరాళం, వస్తువులు ఇవ్వాల్సిన వారు 9849708497 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

వైఎస్సార్‌సీపీ బీసీ కన్వీనర్‌గా బసవరాజు



బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ మండల బీసీ కన్వీనర్‌గా బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన బసవరాజు నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్





రాయదుర్గం: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వ విప్ కాపు ఉరవకొండ: సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వ కళ్యాణదుర్గం: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

- మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం సాక్షి బృందం: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పండుగను పురస్కరించుకుని పట్టణంలోని కణేకల్లు, బళ్లారి రహదారుల్లో ఉన్న ప్రధాన ఈద్గాల వద్దకు ముస్లింలు వేల సంఖ్యలో చేరుకుని సామూహిక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా విప్ కాపు సాంప్రదాయ తెల్లని దుస్తులతో పాటు టోఫీ ధరించి ముస్లిం మత గురువులు, పెద్దలతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈద్గాల వద్ద ప్రార్థనలు ముగియగానే వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్లు వలీబాష, శ్రీనివాస్‌యాదవ్, పట్టణ కన్వీనర్ ముస్తాక్, కోఆప్షన్ సభ్యుడు దిలవర్‌బాష, నాయకులు పొరాళ్ల శివ, గోల్డ్ ఘనీ, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌చార్జిలతో కలసి విప్ ముస్లింలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ఆయన పట్టణంలోని పలువురు ముస్లిం, మైనార్టీల ఇళ్లకు వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. పట్టణ కన్వీనర్ ముస్తక్ స్వగృహంలో విప్ కాపును సన్మానించారు. విప్ వెంట వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ అంథోనప్ప ఆధ్వర్యంలో సీఐ యుగంధర్ పటిష్ట చర్యలు చేపట్టారు. రాయదుర్గం, డీహీరేహాళ్, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో రంజాన్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. కణేకల్లులో మౌలానా మక్సూద్ ఆలమ్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.

కళ్యాణదుర్గం సాక్షి బృందం: కళ్యాణదుర్గం పట్టణంలోని బ్రహ్మసముద్రం రోడ్డు వద్ద ఉన్న ఈద్గా వద్దకు ముస్లింలు భారీ సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆయా మసీదుల ముతవల్లిలు, మత పెద్దలు ఖురాన్ సందేశాలను వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్దకు వచ్చే ముస్లింలకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సహకారంతో ముస్లింలు వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రార్థనలో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు. అలాగే శెట్టూరు, కంబదూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల్లో రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్ వేడుకలు

ఉరవకొండ సాక్షి బృందం: ఉరవకొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో శనివారం ఉదయం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈదుల్‌ఫితర్ (రంజాన్) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఖాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, దువా చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ బోధించిన ప్రేమ, కురుణ, సాటి వారికి సాయం చేసే మార్గాలు అనుసరణీయమన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందన్నారు. పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, పీఏసీఎస్ ఛైర్మన్ వడ్ల హాజీ షేక్షావలి, మైనార్టీ నాయకులు సలీం, ఆసీఫ్,అన్వర్, ఎంఎజిలాన్, దర్గా కమిటీ అధ్యక్షులు హోతూరుబాషా, వన్నూర్‌సాబ్, అయ్యర్‌దాదా, వడ్లసలీం, టైలర్‌శర్మాస్, రఫీ,తాజు, జాఫర్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ, బెళుగుప్ప, విడకపకల్లు, వజ్రకరూరు, కూడేరు మండలాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కుందుర్పి:ఎనుములదొడ్డి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



కంబదూరు: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



రాయదుర్గం: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింంలు



కణేకల్లు: ఈద్గాలో ప్రత్యేక నమాజ్ చేస్తున్న ముస్లింలు



గుమ్మఘట్ట: ఈద్గాలలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బొమ్మనహాళ్: ఉద్దేహాళ్‌లో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



బెళుగుప్ప: ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

బడి బస్సులు.. భద్రత కరువు!

- మూడు నెలల క్రితం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సును వెనుక వైపు మరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక వైపు పూర్తిగా దెబ్బతినింది. అయితే బస్సులో ఉన్న సదరు విద్యార్థులకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ముందు, వెనుక వైపు వచ్చే వాహనాలను గమనించకుండా డ్రైవర్ బస్సును పక్కకు తిప్పడం వల్లే ఈ ప్రమాదం జరిగింది.
- రెండు నెలల కిందట పట్టణంలోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థకు చెందిన బస్సు డ్రైనేజీ కాలువలో కూరుకుపోయింది. దీంతో ఒక్కసారిగా బస్సు ఒక పక్కకు ఒరిగిపోయింది. బస్సులో ఉన్న విద్యార్థులు గట్టిగా హాహాకారాలు చేశారు. స్థానికులు స్పందించి బస్సును డ్రైనేజీ కాలువ నుండి బయటకు పడేలా చేశారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇది కూడా డ్రైవర్ సైడ్ మిర్రర్‌లో డ్రైనేజీ గమనించకపోవడం వల్లే జరిగింది.
- రెండు రోజుల క్రితం పట్టణంలోని జ్ఞానభారతి విద్యాసంస్థలకు చెందిన బస్సు కింద పడి కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన ఒకటో తరగతి చదువుతున్న ఐదేళ్ల విహాన్ చౌదరి మృతి చెందాడు. డ్రైవర్ అవగాహన రాహిత్యం వల్లే ఈ ప్రమాదం జరిగింది. చిన్నారిని పోగొట్టుకున్న తల్లిదండ్రుల కడుపుకోత మిగిల్చింది.


- వాహనానికి ఫిట్‌నెస్ ఉండదు.. సిబ్బందికి అనుభవం ఉండదు
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు



చాపిరిలో చిన్నారిని బలిగొన్న జ్ఞానభారతి విద్యాసంస్థల బస్సు (ఫైల్)

కళ్యాణదుర్గం: ప్రైవేట్ విద్యా సంస్థల బస్సుల్లో చిన్నారులకు భద్రత కరువైంది. మార్కుల కోసం, పాఠశాల గుర్తింపు కోసం రవాణా శాఖ నిబంధనలను తుంగలోకి తొక్కి అడ్డగోలుగా బస్సులను నడుపుతున్నారు. డ్రైవర్ల అవగాహన రాహిత్యం వల్ల అమాయకులైన చిన్నారులు బలి అవుతున్నారు ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు బస్సులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత మూడేళ్లలో రెండేళ్ల పాటు కరోనా మహమ్మారితో ప్రత్యక్ష చదువులు కొనసాగలేదు. దీంతో రెండేళ్ల పా బస్సులను ఆవరణంలో నిలిపివేశారు. తర్వాత మూడో ఏడాది పాఠశాలలు ప్రారంభం జరిగింది. అయితే రెండేళ్ల పాటు నిలిపి ఉంచిన బస్సులనే కరోనా అనంతరం పాఠశాలలకు విద్యార్థులను తరలించేందుకు వినియోగించుకున్నారు. దీంతో బస్సు కండీషన్, ఫిట్‌నెస్‌ను మరిచారు. రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పర్మిట్లు, ఫిట్‌నెస్ లేని బస్సులపై ప్రత్యేక నిఘా



ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పర్మిట్లు, ఫిటెనెస్ లేని బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాం. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటాం. ప్రైవేట్ విద్యాసంస్థల డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తాం. అనుభవం ఉన్న డ్రైవర్లనే నియమించుకునేలా ఆదేశాలిస్తాం.

– బి.శ్రీనివాసులు, డీఎస్పీ, కళ్యాణదుర్గం

అనుభవం లేని డ్రైవర్లతో విధులు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కళ్యాణదుర్గం, కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాలతో పాటు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 22 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలకు సంబంధించి సుమారు 37 బస్సులు మండల కేంద్రాల నుంచి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు బస్సులను నడుపుతూ రోజూ విద్యార్థులను విద్యాసంస్థల నుంచి స్వగ్రామానికి, స్వగ్రామం నుంచి విద్యాసంస్థలకు చేరవేస్తుంటాయి. అయితే వందలాది మంది విద్యార్థులున్న బస్సులను నడిపే డ్రైవర్లకు మాత్రం ఎలాంటి అనుభవం ఉండదు. ఇందులో సగం మందికి పైగా రిటైర్డ్ అయిన వృద్ధులు, అనుభవం లేని యువకులే పనిచేస్తున్నారు. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు పలుమార్లు ప్రమాదాలకు గురవుతున్నాయి.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



చాబాల జట్టుకు విన్నర్ కప్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, ప్రణయ్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో కేక్ కట్ చేస్తున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాకెట్ల నారాయణరెడ్డి స్మారక జిల్లా క్రికెట్ టోర్నీ ముగింపు టోర్ని సభ నిర్వహించారు. టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో ఉరవకొండ యంగ్‌స్టార్ లెవెన్స్ జట్టుపై చాబాల సాయి లెవెన్స్ జట్టు విజయం సాధించింది. చాబాల కెప్టెన్ భాస్కర్‌కు మాజీ ఎమ్మెల్యే విశ్వ, యువనేత ప్రణయ్, ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ చేతుల మీదుగా విన్నర్ కప్‌అందించారు. రన్నర్ కప్‌ను ఉరవకొండ కెప్టెన్ గంగరాజు అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, మాజీ ఎంపీపీ ఏసీఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, టోర్ని ఆర్గనైజర్స్ సింగాడి ధన, సలీం, బ్యాళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రణయ్‌రెడ్డి జన్మదినం

పార్టీ యువజన విభాగం నాలుగు జిల్లాల జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం స్థానిక ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పార్టీ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రణయ్‌రెడ్డి అభిమానుల మధ్య భారీ కేక్‌ను ప్రణయ్‌రెడ్డి కట్ చేశారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

రాయదుర్గం: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని ఎస్టీ ఉద్యోగులంతా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ మాట్లాడారు.. గిరిజనుల్లో అట్టడుగు వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి చేరిన వారెందరో ఉన్నారని, అలాంటి వారంతా లంబాడీల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అందరు ఏకమై సమష్టిగా కదిలితేనే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం సాధ్యమన్నారు. ఏ సమస్య వచ్చిన రాజీలేని పోరాటం చేసేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే లంబాడీల సంక్షేమాభివృద్ధికి సీఎం జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. ఎస్టీలకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందన్నారు. అలాగే విప్ కాపు రామచంద్రారెడ్డి చలువతో గిరి పుత్రుడైన తనకు చైర్మన్ పదవి దక్కిందన్నారు. అనంతరం కొంత మంది ఉద్యోగులు మాట్లాడుతూ పట్టణంలో గిరిజన కార్యాలయానికి స్థలం కేటాయించేలా విప్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అలాగే ఆర్‌బీ వంక తండాలో జలజీవన్ ద్వారా ఇంటింటికీ నీటి కొళాయిలు అందేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఎస్టీ కులాల్లోకి ఇతర జాతులు చేరకుండా చూడాలని ఉద్యోగులు విజ్ఞప్తిచేశారు. త్వరలో భారీ సమావేశం నిర్వహిద్దామని వారు నిర్ణయించారు. అనంతరం చైర్మన్‌ను సన్మానించారు.



మాట్లాడుతున్న చైర్మన్ భోజరాజ్‌నాయక్

ముఖ్యమంత్రి జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

కళ్యాణదుర్గం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లులో పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, నాయకులు నరేంద్రరెడ్డి, భీమలింగ, పురుషోత్తం, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా టీడీపీ పాలనలకు, వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య తేడాను వివరించారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు.

విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కరణం పుష్పావతి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న అన్నారు. శనివారం విడపనకల్లు, గడేకల్లులో ఎస్సీ, బీసీ కాలనీలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలసి వారు జగన్ననే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. అలాగే పాల్తూరు సచివాలయ–2 పరిధిలో కన్వీనర్ పి.నాగరాజు, శ్రీరాములు, వలంటీర్లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు సుశీల, మాజీ సర్పంచు భీంరెడ్డి, ఎంపీటీసీ ఓబులేసు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం: మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వజ్రకరూరు: కడమలకుంటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

వజ్రకరూరు: ఈ రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలోని కడమలకుంట గ్రామంలో చేపట్టిన జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఎంఎల్‌ఓ తేజేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సుంకప్ప, రామాంజినేయులు, సురేష్, అర్జున్, కిష్టప్ప, చంద్రానాయక్, ప్యాపిలివీరా, ప్యాపిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని గద్దె దింపండి'

కళ్యాణదుర్గం: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ నాయకులు సూచించారు. మండలంలోని పాలవాయి గ్రామంలో శనివారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, నాయకులు ఆంజినేయులు, నాగరాజు నాయక్, ఓంకార్, బుడేన్, రామాంజి ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ చేస్తున్న మోసాలను ఎండగడుతూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు.

మసీదు నిర్మాణానికి విరాళం

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామంలో ముస్లింలు నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచు భీంరెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి రూ.లక్ష చెక్‌ను ముస్లింలకు అందజేశారు. గడేకల్లులో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గతంలో మసీదును తొలగించారు. నూతన మసీదు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ముస్లింలకు రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింల సౌకర్యార్థం, ప్రార్థనలు నిర్వహించుకోవడం కోసం ఎంపీపీ దంపతులు రూ. లక్ష చెక్ ముస్లింలకు అందజేశారు. అంతకముందు వారు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హంపయ్య, ఎంపీటీసీ ఓబుళేసు, ప్రసాదు, హేమంత్, అశోక్‌రెడ్డి, శేషిరెడ్డి, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



గడేకల్లులో మసీదు నిర్మాణానికి రూ.లక్ష చెక్ అందజేస్తున్న ఎంపీపీ దంపతులు

పండ్లతోటలు, పాడి పరిశ్రమతోనే ఆర్థిక పురోగతి

కుందుర్పి: పండ్లతోటలు, పాడి పరిశ్రమతోనే రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఆస్కారముందని ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొలిమిపాళ్యం, కెంచంపల్లి, కలిగొలిమి ప్రాంతాల్లో ఆర్‌డీటీ ఏఫ్ ఎకాలజీ పర్యవేక్షణలో రూ.12 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆర్డీటీ అధికారులు పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల రైతులతో సమావేశమై సంస్థ అందిస్తోన్న పాడిఆవులు, వివిధ రకాల పండ్లమొక్కలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు పెంపు కోసం 30 ప్రాంతాల్లో రూ.6 కోట్లతో నీటికుంటలు, చెక్ డ్యాంలు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్లు హనుమంతరాయుడు, రామాంజనేయులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచ్ గంగాధర పాల్గొన్నారు.